RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 124 ఆదివారం, మార్చి 02 2025, పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో
# 8మంది సజీవసమాధి

భౌతిక కాయాల వెలికితీతకు తీవ్రంగా కృషి
టన్నెల్ దగ్గర కొనసాగుతున్న సహాయక చర్యలు
ఘటనాస్థలికి చేరుకున్న ఉస్మానియా ఫోరెన్సిక్ వైద్యులు
సహాయక చర్యల్లో ఎక్కడా పొరపాట్లు లేవన్న మంత్రి జూపల్లి



**దోమలపెంట,మార్చి1:** ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ మేరకు ప్రమాదంపై కీలక ప్రక టన చేశారు. ఉదయం టన్నెల్ ప్రమా దస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ ప్రధాన కా ర్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహా యక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు. ఆదివారం రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకు తుం దన్నారు. మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతి పక్షాలు ఘటనపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగు తున్నాయని.. రేపు మధ్యాహ్నానికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గరకు ఉస్మానియా ఫోరెన్సిక్ వైద్యులు చేరుకున్నారు.

## అజేయశక్తిగా ఎదుగుతున్న భారత్
# కుంభమేళాతో నైపుణ్యాన్ని చాటాం

ఎన్ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధానమంత్రి మోడీ



**న్యూఢిల్లీ,మార్చి1:** ఇన్నేళ్లు శ్రామిక శక్తిగా పేరుపొందిన భారతదేశం ప్రస్తుతం ప్రప ంచ శక్తిగా రూపొందుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇటీవల పెద్దఎత్తున మహాకుంభమేళా నిర్వహించి నిర్వహణా నైపుణ్యాన్ని చాటుకుందని, రోజుకో రికార్డును భారతదేశం సృష్టిస్తోందని చెప్పారు.
భారతదేశ నిర్వహణా నైపుణ్యం, ఆవిష్కరణల సామర్థ్యాన్ని ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని అన్నారు. దేశ రాజధానిలో శనివారంనాడు నిర్వహించిన ఎన్ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధానమంత్రి మాట్లాడుతూ, భారత్ గురించి ప్రతిరోజూ సానుకూల సమాచారం వస్తుండటంతో ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తూ, భారత్‌కు రావాలని తహతహలాడుతున్నాయని చెప్పారు. ఫిబ్రవరి 26వ తేదీతో ప్రయాగ్‌రాజ్‌లో ముగిసిన మహాకుంభ్-2025 గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఒక టెంపరరీ సిటీలో నదీతీరాల వెంబడి కోట్లాది మంది ప్రజలు పవిత్రస్నానాలు చేయడంపై యావత్ ప్రపంచం ఆశ్చర్యంతో చూసిందని, మహాకుంభ మేళా నిర్వహణ భారతదేశం పాటించే నిర్వహణా నైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రపంచానికి చాటిచెప్పిందని అన్నారు. భారతదేశం గ్లోబల్ శక్తిగా ఎదుగుతున్న వైనాన్ని మోదీ వివరిస్తూ, ఏఐ సదస్సులో భారతదేశం కో-హోస్ట్‌గా వ్యవహరించిందని, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో భారత్ కీలక భూమిక పోషించనుందని చెప్పారు.
తదుపరి ఏఐ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందని చెప్పారు.

## మహిళా దినోత్సవం రోజున
# కొత్త పథకాలకు శ్రీకారం

### పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మహిళలతో సభ
### మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడి



**హైదరాబాద్,మార్చి1:** మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మహిళలతో సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభలో ఇందిరా మహిళా శక్తి పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేస్తారని చెప్పారు. నారాయణపేట జిల్లా మాదిరిగా మిగతా 31జిల్లాల్లోనూ పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహించేలా చమురు సంస్థలతో ఆ రోజున ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని సీతక్క చెప్పారు. మహిళా దినోత్సవం నిర్వహణపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం
### ప్రభుత్వం చేపట్టే పనులకు అందుబాటులో ఇసుక

**అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్**



**హైదరాబాద్,మార్చి1:** ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నుంచే ఇసుక సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఖనిజాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడారు. 'నిర్మాణరంగ సంస్థలకు అవసరమైన ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలి. సరైన ధరలకు సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదు. హైదరాబాద్ నగరానికి మూడు వైపులా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి. క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. మైనర్ ఖనిజాల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలి' అని సీఎం ఆదేశించారు. ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకో గలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు.



### ప్రజల వద్ద రూ.6400 కోట్ల
## విలువైన 2వేల నోట్లు

మరోమారు మార్చుకునే అవకాశం ఇచ్చిన ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ,మార్చి1:** దేశంలో రూ.2వేల విలువైన కరెన్సీ నోటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉపసంహరించుకుని దాదాపు 20 నెలల పైనే అయినా ఇంకా రూ.6400 కోట్ల విలువైన నోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని తాజాగా ఆర్‌బీఐ వెల్లడించింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది.




మహిళాదినోత్సవ కానుకగా పలు కార్యక్రమాలు
**8న పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించనున్న సిఎం రేవంత్**

**హైదరాబాద్,మార్చి1:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు గుడ్ న్యూస్ అందిం చబోతోంది. మహిళలకు అండగా నిలిచి వారి అభివృద్ధికి బాసటగా నిలిచేందుకు పలు పథకాలను ప్రారంభించనున్నది. ఇప్పటికే మహి ళల కోసం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అద్భుతమైన పథకాలను ప్రారం భించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం మార్చి 8న పరేడ్ గ్రౌండ్ లో పలు పథకాలకు శ్రీకారం చుట్టనున్నది.


# రేంవత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు
### సిఎం రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు

**-హామీలు అమలు చేయలేక తనపై విమర్శలు**
**-అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మరు**



**హైదరాబాద్,మార్చి1:** ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిల పడ్డ సిఎం రేవంత్ రెడ్డి తనపై పడి ఏడుస్తున్నాడని, వ్యక్తి గతంగా విమర్శలు చేస్తున్నారని, అబ ద్దాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై.. వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలకు విరుద్ధంగా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు.. అవగాహన, అనుభవ రాహిత్యంతో, అసహంతో మాట్లాడుతు న్నారని ఆరోపించారు. తాను కేంద్ర మంత్రిగా చేసిన పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేస్తున్నానని.. కేంద్ర పథకాల్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుంది. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10లక్షల కోట్ల విలువైన పను లను ఇప్పటికే వివరించాం. నేను ఇతర కేంద్ర మంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడారు. కేంద్ర పథకాలను సమర్థంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశాను. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని. దేశంలో నిర్మించే 7 టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణకు తెచ్చాను. రాష్ట్రానికి ఆర్ఆర్ఆర్‌ను కేంద్రం మంజూరు చేసింది. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. వాటిని పక్కన పెట్టి భాజపాపై ఆరోపణలు చేస్తున్నారని కిషన రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేక పోవడంతో కొన్ని అమలు చేయలేక పోయామని పేర్కొన్నారు. 14 నెలల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక తన మీద దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, ఆయన పైన అసంతృప్తి.. ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీని బ్లాక్ మెయిల్ చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకత పోదని కిషన్ రెడ్డి ఆరోపించారు.

## బిజెపికి కులగణనపై మాట్లాడే హక్కు లేదు
### రీసర్వేలో పెద్దగా స్పందన రాలేదన్న మంత్రి పొన్నం




**హైదరాబాద్,మార్చి1:** బీజేపీకి కుల గణన మీద మాట్లాడే హక్కే లేదు.. సుప్రీం కోర్టులో బీసీ కుల గణనకు వ్యతిరేకం అని బీజేపీ అఫిడవిట్ ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. తెలంగాణలో 13 రోజుల పాటు కులగణన రీ సర్వేలో కూడా ఆశించిన సంఖ్యలో కుటుంబాలు తమ వివరాలు నమోదు చేసుకోలేదు. మొదటిసారి నిర్వహించిన కుల గణన సర్వేలో 3.56 లక్షల కుటుంబాలు వివరాలు నమోదుచేసుకోకుండా మిగిలిపోయాయి. ఈ క్రమంలో ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రెండో విడత కుల గణనకు తక్కువ స్పందన వచ్చిందని తెలిపారు. ఇది మమ్మల్ని తక్కువ చేసి చూపారు అనే వాళ్లకు సమాధానమని పేర్కొన్నారు. సర్వే రిజెక్ట్ చేసిన వాళ్ళ కోసం అవకాశం ఇచ్చామని మంత్రి చెప్పారు. బీసీ మేధావులు, సంఘాలు కోరిక మేరకు మళ్ళీ అవకాశం ఇచ్చామన్నారు. మరోవైపు.. కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లకు పోస్టులో దరఖాస్తు ఫారం పంపినా దరఖాస్తు చేసుకోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వాళ్ళు జనాభా లెక్కల్లో లేనట్టే.. సర్వేలో పాల్గొనని వాళ్లకు మాట్లాడే హక్కు లేదని దుయ్యబట్టారు. సాయంత్రం వరకు సర్వే పూర్తి వివరాలు వస్తాయన్నారు. కొందరు అధికారులు ఇండ్లలోకి రానివ్వలేదు.. వారిపై కుక్కలు కూడా వదిలారు.. వీడియోలు బయట పెడతామని పేర్కొన్నారు. బీజేపీ పొత్తున్న ఏపీలో కూడా మైనార్టీ రిజర్వేషన్ అమలులో ఉంది.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. త్వరలోనే 42 శాతం రిజర్వేషన్ చట్టం.. కేంద్రంలో బాధ్యత తీసుకుని బీజేపీ నేతలు సహకరించాలని తెలిపారు.

## యంగ్ ఇండియా పోలీస్
# స్కూల్ బ్రోచర్ ఆవిష్కరించిన సిఎం



**హైదరాబాద్,మార్చి1:** యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్, వెబ్ సైట్ ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. స్కూల్ యూనిఫార్మ్ నమూనాలను పరిశీలించిన సీఎం. సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్ కూడా దేశానికే రోల్ మోడల్ గా ఉండేలా తీర్చిది ద్దాలని సూచించారు. విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంబించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్పోర్ట్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించిన సీఎం, పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఢిల్లీలో కాలుష్య నివారణకు చర్యలు
## 15 ఏళ్లు పైబడ్డ వాహనాలకు నో పెట్రోల్



**న్యూఢిల్లీ,మార్చి1(:** దేశ రాజధాని దిల్లీ లో కాలుష్య నివారణకు చర్యలు మొదలయ్యాయి. ఇందులో బాగంగా కొత్తగా కొలువుదీరిన కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా శనివారం పర్యావరణ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో అధికారులు భేటీ అయ్యారు. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. 'పెట్రోల్ బంకుల వద్ద గాడ్జెట్‌లు ఏర్పాటు చేస్తాం. 15 ఏళ్లు పైబడిన వాహనాలను అవి గుర్తిస్తాయి. దాంతో వాటికి ఇంధనం అందదని మంత్రి వెల్లడించారు. ఈ ఆంక్షలకు సంబంధించి కేంద్ర పెట్రోలియం శాఖకు సమాచారం ఇస్తామని తెలిపారు. అలాగే ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో తప్పకుండా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 90 శాతం సీఎన్‌జీ బస్సులను దశలవారీగా ఉపసంహరించుకొని, ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతిఏటా శీతాకాలం సమయంలో దిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుపోతోంది. వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలిక చర్యలకే ప్రాధాన్యమిస్తున్నాయి తప్పితే శాశ్వత చర్యలపై దృష్టి సారించడం లేదు. దాంతో నగరవాసులు స్వచ్ఛమైన గాలి అందక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యా సంస్థలను మూసివేయాల్సి వస్తోంది. విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో జనజీవనం అస్తవ్యస్తమవుతోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే ప్రధాన అంశమైంది. కాలుష్య కట్టడికి ఆప్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదంటూ ప్రచారంలో భాగంగా భాజపా విమర్శలు గుప్పించింది. ఇప్పుడు అధికారంలోకి రాగానే ఆ దిశగా పలు చర్యలు ప్రారంభించింది. కొత్త ప్రభుత్వం కేంద్రం తీసుకువచ్చిన తుక్కు విధానాన్ని సమర్థవంతంగా అమలుచేయనున్నట్లు తెలుస్తోంది.

# అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభ కరపత్రం ఆవిష్కరణ

**మన ప్రజాప్రతిని//తిరుమలగిరి:**తేదీ 1 3 2025 శనివారం ఈ నెల తొమ్మిదో తేదీన హైద్రాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ తిరుమలగిరి మండల కేంద్రంలో స్థానిక క్రాస్ రోడ్ నందు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ పద్మశాలి సంఘం తుంగతుర్తి నియోజక వర్గం కన్వీనర్ వంగరి బ్రహ్మం నేతృత్వం లో కరపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొడ్డు గోవిందరావు హాజరై పద్మశాలియులు మండల పరిధిలో నుంచి పెద్ద సంఖ్యలో హాజరై మన బలం ప్రభుత్వాలకు చూపించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో మన వాట



పొంది రాజ్యాధికారం కోసం ఒత్తిడి పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి పట్టణ అధ్యక్షులు చింతకింది మురళీ, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం అభిలాష్,ఉపాధ్యక్షులు ఎలె అంజయ్య, కోశాధికారి గజ్జెల ఉపేందర్,జిల్లా, మండల పద్మశాలి సంఘం నాయకులు గంజి ప్రవీణ్ కుమార్,చింతకింది సోమ నారయాణ, దుస్స రామ్మూర్తి, వంగరి సోమ కృష్ణ, వంగరి సోమయ్య,మద్దూరి ఉమేష్,వీరబత్తిని మల్లయ్య, మంచే అంబదాస్, రాపోలు కొండయ్య,మద్దూరి కృష్ణ మూర్తి,ఎంగందుల రవి, మద్దూరి వెంకన్న,గడదాసు చంద్రమౌళి మూడ వెంకన్న, దుస్స వేణుగోపాల్,సుంకి వీరాస్వామి,వంగరి వెంకన్న,అమృతం రాజు, వంగరి ఉపేందర్, వెంగలి మధు,మద్దూరి శేఖర్,వీరబత్తిని మురళీ,కోటరాములు,రాపోలువెంకన్న,మద్దూరిరాములు, వంగరి కిషన్,వంగరి రమేష్,కస్తూరి కృష్ణ,అక్కల కొండయ్య, వంగరి పెద్ద సోమయ్య,మద్దూరి శంకరయ్య,కోమటి శేఖర్, పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే నేడు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కళ సాకారం...

**-బోడ సునీల్ మాదిగ**

**మనప్రజాప్రతినిధి//నల్లగొండ జిల్లా:**మార్చ్ 1న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం అమరులైన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా సందర్భంగా శాలిగౌరారం మండల కేంద్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ శాలిగౌరారం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా:- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ గారి నాయకత్వంలో మాదిగ మరియు మాదిగ 58 ఉపకులాలకు విద్యార్థుల



కు విద్య,ఉద్యోగ, ఆర్థిక,రాజకీయ,సంక్షేమ పథకాలలో జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాల్లో సమాన అవకాశాలు రావాలని 1994 నుంచి గత 30సంవత్సరాలుగా జరుగుతున్న ఉద్యమంలో మొదటి సారి 1999లో ఎస్సీ వర్గీకరణ జరిగి మాదిగలకు దాదాపు 22000 ఉద్యోగాలు రావడానికి అమరవీరుల అత్యగం ముఖ్య పాత్ర పోషించి తమ ప్రాణాలు పణంగా పెట్టిన వాళ్ళ కృషి వెలకట్టలేనిదనీ ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే వర్గీకరణ కోసం మాదిగలు గాంధీ భవన్ ఎదుట బలిదానం చేసుకొన్నారు,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ శ్రాశ్రీయంగా జరిగితేనే మాదిగ అమరులకు ఘన నివాళి అన్నారు తెలంగాణ ప్రభుత్వం ఆ విధంగా ముందుకు పోవాలని డిమాండ్ చేశారు.లక్ష డప్పులు వెల గొంతుల మాదిగల సాంస్కృతిక ప్రదర్శన వుంటుందని మాదిగలు అందుకు సిద్దం కావాలని అన్నారు... ఈ కార్యక్రమానికి అధ్యక్షత ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్ మాదిగ వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు బట్టసైదులు బట్టశ్రీను బాకీ వెంకటయ్య గద్దపాటి అరవింద్ కళా మండలి అధ్యక్షులు వేముల నాగరాజు బట్ట లక్ష్మణ్ పనికెర రమేష్ వేముల వెంకన్న ఆకారం గ్రామ అధ్యక్షులు బొడ్డు నాగరాజు అడ్లూర్ గ్రామ అధ్యక్షులు మాచర్ల ప్రతాప్ సాయి అజయ్ నాగరాజు బిక్షం పాల్గొన్నారు

# మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**మనప్రజాప్రతినిధి//జహీరాబాద్:**మాదిగ అమర వీరుల దినోత్సవం సందర్భంగా ఐబీలో ఉల్లాస్ మాదిగ జహీరాబాద్ ఇంచార్జి ఆధ్వర్యంలో ఘనంగా అమరవీరుల చిత్ర పటలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం అబ్రహం మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తరతరాలుగా అణిచివేయబడిన కులాలు చైతన్యమై వారి హక్కుల కొరకు ఉద్యమాలు మొదలై వారి అస్తిత్వ పునాదులను నిర్మించు కునే ఈ ప్రక్రియలో జరుగుతున్న పోరాటమే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం లక్ష్య సాధన లో భాగంగా 2009 ఫిబ్రవరి 28న గాంధీభవన్ ఘటనలో వీర మరణం పొందిన అమరులు పొన్నాల సురేందర్ మాదిగ, మహేష్ మాదిగ,దేవేందర్మాదిగ,ప్రభాకర్మాదిగ,గత పోరాటం లో వీర మరణం పొందిన తెల్ల బండ్ల రవి అదే ఉద్యమ ప్రస్థానం లో హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడిలో ప్రాణాలర్పించిన దర్శనలా భారతి మాదిగ గార్లు వర్గీకరణ సాధనలో వారి త్యాగం





మరువలేనిది.స్వాతంత్ర మరియు తెలంగాణ పోరాటంలో అసువులు బాసిన అమరుల తీరుగానే మాదిగ జాతి కొరకు ఈ సమాజంలో మార్పు కొరకు జరిగిన అనేక ఉద్యమాలలో పాలుపంచుకొని ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ఆశయాలు స్మరించుకుంటూ దేశ ,రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు అనగా మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది.భవిష్యత్తులో జరగబోయే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సామాజిక న్యాయం దిశగా ముందుకు సాగాలని దానికి సబ్బండ వర్గాలు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వం లో ముందుకు అడుగులు వేస్తుందని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో జైరాజ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,కే నవీన్ కుమార్ మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి, టీంకు జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ,మండల ప్రధాన కార్యదర్శి సుకుమార్,చంద్రయ్య మాజీ సర్పంచ్ మామిడిగి, నర్సింములు,ప్రభాకర్, నిర్మల్, అజయ్, కిట్టు, అనిల్, సుందర్, జీవన్,ప్రశాంత్, లాజర్, కర్నె శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బీసీ వర్గాలు హర్షం...

**బడ్జెట్లో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కేటాయింపులు పట్ల బీసీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గం పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి**

**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం:** రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 2025 నుండి 26 ఆర్థిక సంవత్సరానికి 3,22 ,359 కోట్లు బడ్జెట్ పెట్టడం జరిగిందన్నారు ఆ బడ్జెట్లోబడ్జెట్లో వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చి బడ్జెట్లో కేటాయించారు బీసీలు అభివృద్ధికి 47,456 కోట్లు మైనార్టీలకు 5,434 కోట్లు ఎస్సీలకు 15, వేల కోట్లు ఎస్టీలకు 8,159 కోట్లు అన్నదాత సుఖీభవ పథకం కింద 6300 కోట్లు కేటాయించి ప్రతి రైతుకి 20 వేల రూపాయలు ఇవ్వడానికి పూనుకోవడం జరిగిందన్నారు ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచిత పథకానికి 2,600 కోట్లు కేటాయించడం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద 27,518 కోట్లు కేటాయించడం ద్వారా 65 లక్షల మంది పెన్షన్ దారులకు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒకేసారి నాలుగు వేల రూపాయలు ఇచ్చే విధంగా



ఈ రోజు సంక్షేమానికి పెద్దపీట వేసే ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో కూటమీ ప్రభుత్వం అన్నారు తల్లికి వందనం పేరుతో చదువుకునే బిడ్డలకు ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు లో కూడా ఎంతమంది పిల్లలు ఉన్నా అవకాశం ఇస్తూ సంవత్సరానికి 15000 ఇచ్చే విధంగా 9400 కేటాయించడం శుభపరిణామం అన్నారు గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక బిడ్డకే ఇచ్చి అమ్మ ఒడి పేరుతో మోసం చేయడం జరిగిందన్నారు పంచాయతీరాజ్ రోడ్లను అభివృద్ధి చేయడానికి బడ్జెట్లో 18 87 కోట్లను కేటాయించడం జరిగింది అదేవిధంగా ఆర్ అండ్ బి రోడ్లకు ఎనిమిది వేల 785 కోట్లు కేటాయించి ఎక్కడ గుంతలు లేకుండా జవాబుదారీగా అభివృద్ధి చేసే ప్రభుత్వం చంద్రబాబుని అడిగారు ప్రభుత్వం అన్నారు గత ఐదు సంవత్సరాలలో వైసిపి సైకో ప్రభుత్వం తట్టడు గుల్లేసిన పాపాన పోలేదని అని అన్నారు నీటిపారుదల, విద్య, వైద్య రంగానికి అధిక నిధులు కేటాయించడం అభినందనీయం అన్నారు ఆనాడు యువ గలములో నారా లోకేష్ బాబు ఇచ్చిన హామీ మేరకు యువతకు ఉద్యోగ కల్పన లో భాగంగా 20 లక్షల ఉద్యోగాలని కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదేవిధంగా ఐటీ మంత్రి లోకేష్ నిరంతరం శ్రమ పడుతూ పెట్టుబడుల లక్ష్యంగా పెట్టుకుని ఆరు లక్షల కోట్లకు ఎంఓ యూలు కుదుర్చి లక్షలాది ఉద్యోగాలు అతి త్వరలో యువతకు కల్పిస్తున్నారని అన్నారు పేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేకూరే ప్రభుత్వం అని మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ హామీ పథకాల అమలకు కృతనిశ్చయంతో ఉండి బడ్జెట్ కేటాయింపులు జరగడం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే చంద్రబాబు నాయుడు దక్కుతుందని అన్నారు ఒకదాసు ఎక్కడైనా పరిపాలన దక్షుడైన అనుభవజ్ఞుడైన నారా చంద్రబాబునాయుడు కృషి ఫలితంగానే ఈరోజు పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని బడ్జెట్ కేటాయింపులు జరిగాయని గురువారెడ్డి అన్నారు బడ్జెట్ కేటాయింపు పై రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# సీఎం కి ఘనంగ స్వాగతం

**రేణిగుంట విమానాశ్రయంలో ఏపీ సీఎం కి ఘనంగా స్వాగతం పలికిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బజ్జుల.... పలువురు ఎమ్మెల్యేలు**



**మనప్రజాప్రతినిధి//రేణిగుంట మండలం** :చిత్తూరు జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఘన స్వాగతం తిరుపతి రేణిగుంట చిత్తూరు జిల్లా పర్యటన నిమిత్తం శనివారం ఉదయం 11.52 గం.లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న గౌ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి ఘన స్వాగతం లభించింది.తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీమతి మౌర్య, జెసి శుభం బన్సల్,చంద్రగిరి, శ్రీకాళహస్తి, పూతలపట్టు, సత్యవేడు ఎమ్మెల్యేలు పులివర్తి నాని,బొజ్జల సుధీర్ రెడ్డి, మురళీ మోహన్, కోనేటి ఆదిమూలం, తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, స్టేట్ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్,మాజీ ఎంఎల్ఏ ఎస్సీవి నాయుడు, మీడియా కో ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి తదితర అధి,కారులు, ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి వర్యులకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు అనం తరం ముఖ్యమంత్రి హెలికాప్టర్ నందు చిత్తూరు జిల్లా జిడి నెల్లూరు నందు ఎన్టీఆర్ భరోసా సామా జిక భద్రత పెన్షన్ల పంపిణీ తదితర కార్యక్రమాలలో పాల్గొనుటకు12.03 గం.లకు బయల్దేరి వెళ్లారు.

# సీఎం కు ఘన స్వాగతం పలికిన జనసేన ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా



**మనప్రజాప్రతినిధి//రేణిగుంట మండలం:**ఈరోజు చిత్తూరు జిల్లా, జీడి. నెల్లూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తిరుపతి విమానాశ్రయం నందు ఘన స్వాగతం పలికిన శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యల పట్ల ముఖ్యమంత్రి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున జనసేన కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు



**మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల** :నేరేడుచర్లలో స్థానిక వికాస్కాలేజ్ ఆవరణలో డా" బి. ఆర్.అంబేద్కర్ బిల్డింగ్ పెయింటింగ్ యూనియన్ నేరేడుచర్ల అధ్యక్షులు వరాల సైదులు, అధ్యక్షులు పంగ వెంకన్న ఆధర్యంలో మీటింగు నిర్వహించి కార్మికుల సమస్యలు, వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి మాట్లాడటం జరిగింది.అనంతరం 40మంది యూనియన్ సభ్యులకు లేబర్ కార్డ్స్ మరియు ఇన్స్యూరెన్స్ కార్డ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మిర్యాల మల్సూర్, ప్రధాన కార్యదర్శి యడవెల్లి. గోపి, కోశాధికారి. కుందేటి రాజశేఖర్, గౌరవ సలహాదారులు షేక్ రఫీ, నన్నెపంగ మధు, సభ్యులు ఉపేంద్రచారి, పరంగి మైసయ్య, పప్పుల నాగరాజు, నన్నెపంగా గోపి, శివ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.ం

# మాదిగ అమరవీరులకు నివాళులు




**మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:** సోమవారం గ్రామంలో మాదిగల అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. ముఖ్యఅతిథిగా యడవల్లి అరుణ్ మాదిగ . నేరేడుచర్ల మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ కోసం మాదిగల అమరవీరులు ఎస్సీ వర్గీకరణ పోరులో అసవులు బాసిన మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పించడం జరిగింది. అమరవీరుల కుటుంబాలకు 20 లక్షలు ఇవ్వాలని ఇంటి స్థలాలు, ఇంటికొక ఉద్యోగం , ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుచున్నాము మాదిగ అమరవీరులు కు పూలమాలవేసి ఇవాళ నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పాల్వాయి ఉదయ్, నకరికంటి లక్ష్మణ్ పాల్వాయి సుదర్శన్ నందిపాటి స్టీఫెన్ నందిపాటి వైడోరియా పెద్దపంగా సురేష్ బాబు పెద్దపంగా రవి పాల్వాయి శ్రవణ్ దూరపల్లి పవన్ పర్వతం మోష తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శబిరం



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 01-03,2025** :లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట వారి ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ వారి సౌజన్యంతో చేగుంట మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్ యందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, వైద్య శిబిరంకు 162 మంది పేషేంట్ల రాగ వీరికి నిపుణులైన వైద్యులు డా: సుప్రజా, డా: సురక్ష, డా : అంకిత పరీక్షలు నిర్వహించారుఈ కార్యక్రమంలో పోగ్రామ్ చెర్మన్లు డిస్టిక్ చెర్మాన్ ఆకుల సుఖేందర్,అంబటి సురేష్,క్లబ్ ప్రెసిడెంట్ బుర్క నాగరాజు,సెక్రెటరీ రాజనకు రామ చంద్రం ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భవన్స్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం





**మనప్రజాప్రతినిధి//జహీరాబాద్:**స్థానిక భవన్స్ పబ్లిక్ పాఠశాల దత్తగిరి కాలనీ జహీరాబాద్ నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించి విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్ట్ లను మరియు వర్కింగ్ మోడల్స్ ను చూసి అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు సైన్స్ అండ్ టెక్నాలజీ విషయాలలో అవగాహన పెంచుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్దులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నారాయణ 2 ఎం స్కూల్ లో సైన్స్ ఫేర్ ,ముఖ్య అతిథిగా ఎంఈఓ

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 01**ఖమ్మం జిల్లా. సత్తుపల్లి మండలం సత్తుపల్లి పట్టణంలో ఉన్నటువంటి నారాయణ 2 ఎం స్కూల్ సత్తుపల్లి బ్రాంచ్ నందు జరిగిన జాతీయ విజ్ఞాన దినోత్సవ సందర్భంగా సైన్స్ అకాడమిక్ ఫెయిర్ నిర్వహించడమైనది. దీనిలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలతో తయారుచేసిన నమూనాను అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజే శ్వరరావు కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థిని విద్యార్థుల నమూనాలను వీక్షించి ప్రశంసిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎం ఇ ఓ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో సైన్స్ అధిక పాత్ర పోషిస్తుందని విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేలా ఉపాధ్యాయ బోధన, తల్లిదండ్రుల సహ కారం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ బ్రాంచ్ ప్రిన్సిపాల్ టి. శ్రీనివాస్ రెడ్డి ,ఏ.జీఎం రాంకీ తో పాటు కోఆర్డినేటర్లు ప్రవీణ్ ,వినోద్, లక్ష్మి, అకాడమిక్ డౌన్ రవీంద్ర, ఎం ఓ,జగదీష్,వీపీ లు రమ్య,అనూష, మరియు ఉపాధ్యాయ బృందం మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సిద్ధారం చేపల చెరువులో చేపలు వలలో చిక్కుకుని చనిపోయాయి, ఎలాంటి క్రిమిసంహారక మందులు వాడలేదు: సొసైటీ సభ్యులు



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 01:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం సిద్ధారం చేపల చెరువులో చేపలు పట్టేటప్పుడు వలలో చిక్కుకొని చనిపోవడం జరిగింది అని సొసైటీ ప్రెసిడెంట్ మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరణ ఇవ్వటం జరిగింది. స్థానిక రైతు కూడా వివరణ ఇవ్వడం జరిగింది. ఖమ్మం జిల్లా వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ చైర్మన్ కేశవ్ డిప్యూటీ చైర్మన్ కే శేఖర్ గౌడ్ వైస్ చైర్మన్ ఉత్తేజ్ ఆ చెరువుని పరిశీలించడం జరిగింది .అక్కడికి వెళ్ళిన తర్వాత వాస్తవం కూడా వలలో చిక్కుకొని చనిపోవడం జరిగింది అని ఆ చేపల చెరువులో మార్కెట్ చేయడానికి ప్రజలు ఆందోళన చెందారు సొసైటీ ప్రెసిడెంట్ స్థానిక రైతు అటువంటిది ఏం జరగలేదని మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరణ ఇవ్వడం జరిగింది కనుక సిద్ధారం చేపల చెరువులో చేపలు తినడానికి ఎలాంటి అనుమానం అక్కర్లేదు అని అన్నారు.

## ట్రాక్టర్స్ ,జేసిబి ఓనర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక యూనియన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**దుద్దెడ గ్రామంలో ట్రాక్టర్స్, జేసిబి ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా వేముల కనకయ్య, ఉపాధ్యక్షులుగా పుట్ట మల్లేశం, దోమల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా అక్బర్, కోశాధికారిగా చిలుముల పరశురాములు, గౌరవ అధ్యక్షులుగా చిలుముల శివకుమార్, తిరుపతి స్వామి, సహాయ కార్యదర్శిగా ఉనుగూరి జైపాల్, సలహాదారులుగా పుట్ట కనకయ్య, పంజ కనకయ్య, తుప్పుడు మల్లేశం, మోతుకు ఆంజనేయులు, కొరిమి శ్రీశైలం లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో శ్రీరాములు, తుప్పుడు చంద్రం, కుసుంబ శ్రీను, జేశెట్టి సురేష్, నర్సింలు, మిద్దె సురేష్, రొడ్డ శేఖర్, జక్కుల కనకయ్య, జగపతి నర్సింలు, వెంకటేష్, రోడ్డ మల్లేశం, కుసుంబ యాదగిరి, బూర్గుల రాజు, కొరిమి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లాపూర్ లో స్వయం పరిపాలన దినోత్సవం

**మన ప్రజాప్రతినిధి మెదక్ జిల్లా బ్యూరో ప్రజా ప్రతినిధి మార్చ్ 1 :**అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు పాఠశాల విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు రోజు మాకు పాఠాలు చెప్పడానికి ఎంత కష్టపడుతున్నారో అర్థమైతుందని. అలాగే ఇప్పటి నుండి మేమందరము కష్ట ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని చదువుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇక్కడ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని మీరు విద్యార్థులు. భవిష్యత్తులో గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాఘవి కలెక్టర్ దీక్షిత వంశీ డిప్యూటీఓ ఈశ్వర్ ఎడికే లావణ్య ఎంఈఓ శివ మల్లేశ్వరి ప పీఎం అఖిల్ పిడి పూజిత తదితరులు ఉపాధ్యాయుల పాఠాలు బోధించారు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కాశింనగర్ ఎత్తిపోతల పథకం మంజూరు

### డాక్టర్.జి.చిన్నారెడ్డి ప్రణాళిక సంఘము వైస్ చైర్మన్



**వనపర్తి. జిల్లా మన ప్రజ ప్రతినిధి:**వనపర్తి నియోజకవర్గంలోని 6 గ్రామాలు,13,గిరిజన తాండాలలో 4 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది అని ప్రణాళిక సంఘము వైస్ చైర్మన్ డాక్టర్.జి. చిన్నారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి కి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు.రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి.వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఆరు గ్రామాలు, 13 గిరిజన తాండాల్లోని దాదాపు నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు అందించే, కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఈ మేరకు శనివారం ప్రభుత్వం మెమో నంబర్ 1712/ ప్రాజెక్ట్స్ - %××/ూ%2/ 2025, తేదీ 1-3-2025 ద్వారా జారీ చేసిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ శ్రీ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు. దీనితో ఆదివారం సర్వే పనులకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని చిన్నారెడ్డి అన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద కాశిం నగర్, జయన్న తిరుమలాపురం, మున్ననూరు, అప్పాయిపల్లి, దత్తయిపల్లి, అంజనగిరి గ్రామాలతోపాటు మరో 13 గిరిజన తాండాలకు నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ సహా ఇతర ప్రతిపాదిత నీటి వనరులకు ఈ ప్రాంతం ఎత్తుగా ఉండటం వల్ల కాశిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని చిన్నారెడ్డి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా చివరి ఆయకట్టుకు సాగు నీరు రాక ఇబ్బందులు పడుతున్న రైతులకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పిందని చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కాశిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కి డాక్టర్. జి.చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం వనపర్తిలో జరుగనున్న సీఎం బహిరంగ సభకు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ప్రణాళిక సంఘము వైస్ చైర్మన్ డాక్టర్.జి.చిన్నారెడ్డి కోరారు..

## ఉగాది ఏర్పాట్లపై సన్నాహక సమావేశం

**నంద్యాల జిల్లా శ్రీశైలం మార్చి 1మన ప్రజాప్రతినిధి:**మార్చి 27 తేదీ నుంచి 31 తేదీ వరకు ఉగాదిమహోత్సవాలు నిర్వహింపబడనున్నాయి.ఐదురోజులపాటు జరుపబడనున్న ఈ మహోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై కార్యాలయంలోని సమావేశ భవనములో కార్య నిర్వహణాధికారివారు (01.03.2025) సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో దేవస్థానం డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి, అర్చకస్వాములు, వేదపండితులు, ఆధ్యాపక, (స్థానాచార్యులు) అన్ని శాఖల అధికారులు, పర్యవేక్షకులు,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.సమావేశ ప్రారంభంలో కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ఉగాది ఉత్సవాలకు కర్ణాటక రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండే కాకుండా మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుండి ముఖ్యంగా షోలాపూర్, సాంగ్లీ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని కోణాల నుండి తగు జాగ్రత్తలు తీసుకుంటూ, ఆయా ఏర్పాట్లన్నీ పూర్తి చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.ఉగాది ఉత్సవాలు మార్చి 27 తేదీన ప్రారంభమవు తున్నప్పటికీ వారం రోజులు ముందుగానే భక్తులు. క్షేత్రానికి వేదు కునే అవకాశం ఉందని చెబుతూ, ఈ నెల 20 తేదీకంతా కూడా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు.

**శ్రీస్వామిఅమ్మవార్ల కైంకర్యాలు**

ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు జరిగే ఆయా కైంకర్యాలన్నీ ఎలాంటి లోపం లేకుండా పరిపూర్ణంగా జరగాలని ఆదేశించారు.



అదేవిధంగా పూజాదికాలు అన్నీ నిర్దేశించబడిన సమాయాని కంతా ప్రారంభించాలని అన్నారు.

**కాలిబాట మార్గములో ఏర్పాట్లు**

ఉత్సవాలకు కాలిబాట మార్గములో అనగా వెంకటాపురం, నాగలూటి, దామెర్లకుంట్ల, పెద్దచెరువు, మఠంబావి, భీముని కొలను, కైలాసద్వారం మీదుగా క్షేత్రానికి వస్తారని, కావున కాలిబాట మార్గములో తగిన సదుపాయాలను కల్పించాలని సంబంధిత విభాగాలను ఆదేశించారు. ముఖ్యంగా భక్తులకు మంచినీటిని అందించడములో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు.

**మంచినీటి సరఫరా**

భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా వీటిసరఫరాకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రత్యేకమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించి ఆ క్రమంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారుమహాశివరాత్రిలో వేయబడ్డ మంచి



నీటి కుళాయిలన్నింటిని కూడా ఉగాది ఉత్సవాలలో కూడా. వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.అదేవిధంగా సాక్షిగణపతి, హఠకేశ్వరం, శిఖరేశ్వరం మరియు కైలాద్వారంతో పాటు క్షేత్రంలో భక్తులు బసచేసే పలు ప్రదేశాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా దర్శనం క్యూలైన్లలో కూడా నిరంతరం మంచినీటి సరఫరా చేయాలన్నారుకాగా కైలాసద్వారం వద్ద అదనపు సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేయాలన్నారు. కనీసం 8 ట్యాంకుల ఏర్పాటు ఉండాలన్నారు.అదేవిధంగా కైలాసద్వారం నుండి భీమునికొలను మార్గములో 1000 లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ మార్గములో ఆరేడుచోట్ల ఈ ట్యాంకుల ఏర్పాట్లు ఉండాలన్నారు.

## కరాటే లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెల్ట్ పంపిణీ

### కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా :**మీర్ పేట హెచ్ బి కాలనీ డివిజన్ వార్డ్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కరాటే గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై బెల్ట్ లు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భవాని shotokan కరాటే అసోసియేషన్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ అండ్ గ్రాండ్ మాస్టర్ పురస్కార్ బ్లాక్ బెల్ట్ నీ ప్రదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం అందరికీ అవసరం అని చిన్నతనంలోనే కరాటే మీద దృష్టి పెట్టాలని ఆయన అన్నారు.అనంతరం హర్ష వర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారిని అభినందించారు.ఈ



కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్



శ్రీనివాస్ రెడ్డి, కొత్త రామారావు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి ,కత్తుల రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చికెన్ & ఎగ్ మేళాలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ పరిధిలోని చికెన్ సెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత చికెన్ ఎగ్ మేళా లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియాలో సృష్టించే అపోహలను నమ్మదు.బాగా ఉడక పెట్టి తింటే ఎలాంటి వైరస్ సోకదు.అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రోటీన్ ఇచ్చేది చికెన్, కోడిగుడ్డు మాత్రమే 70 డిగ్రీల వరకు ఉడక పెడితే ఎలాంటి వైరస్ ఉండదని ప్రపంచ ఆరోగ్య సంస్థనే( డబ్ల్యూ హెచ్వో )చెప్పింది.సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు..రైస్, రోటీ కంటే చికెన్ గుడ్డే ఆరోగ్యానికి మేలు.. చికెన్ తింటే ఎలాంటి హాని లేదు. నేను కూడా చికెన్ తింటున్నాను. మీరందరూ కూడా తినాలి.ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉస్మాన్,అల్లాడి కృష్ణ చికెన్ సెంటర్ యాజమాన్యాలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తా

### రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జర్నలిస్టుల కోసం త్వరలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తానని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. శనివారం నేరేడ్మెట్ లోని రాచకొండ సీపీ కార్యాలయంలో ఆయనను తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే- ఐజేయు) కార్యదర్శి దొంతుల వెంకట్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును కలిసి రాష్ట్ర, మేడ్చల్, మల్కాజి



గిరి జిల్లా టి యు డబ్ల్యు జే డైరీలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన స్వయంగా జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిపికి జిల్లా యూనియన్ కార్యదర్శి వెంకట్రాంరెడ్డి జర్నలిస్టుల సమస్యలను ఆయనకు వివరించారు. జర్నలిస్టులు వృత్తిపరంగా ఒత్తిడిని ఎదుర్కొంటూ అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసంహెల్త్ క్యాంపు ఏర్పాటుకు సహకరించాలని కోరారు. దీనికి స్పందించిన పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు త్వరలోనే జిల్లాలోని జర్నలిస్టులందరికీ మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యుడు భాస్కర్ రెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ కార్యదర్శి శంకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, సీనియర్ జర్నలిస్టులు చంద్రమౌళి, టి మాధవరాయుడు, రుద్రగోని నర్సింగ్ గౌడ్ పాల్గొన్నారు.

## టెక్నాలజీని బాధ్యతాయుతంగా వాడుకోవాలి

### ఎం. కృష్ణప్రసాద్ శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త

**మేడ్చల్ :(మనప్రజాప్రతినిధి దినపత్రిక):** టెక్నాలజీని బాధ్యతాయుతంగా వాడుకోవాలని,సాంకేతికత అభివృద్ధి వల్ల నిరుద్యోగ హననం కాకూడదని శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త ఎం. కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు.అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్ లోని లయన్స్ క్లబ్ హాల్ లో సీపీఐ శతజయంతి వార్షికోత్సవాల సందర్భంగా "సాంకేతికత అభివృద్ధి మరియు నిరుద్యోగ సమస్య" అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త ఎం. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ టెక్నాలజీ ప్రపంచాన్ని మలచడంలో ఉన్న అవకాశాలను వినియోగించుకునే విధంగా నూతన ఆవిష్కరణలు సాగాలని, సాంకేతికత అభివృద్ధి అవసరమే కాని నిరుద్యోగ అవకాశాలు అందరికీ అందినప్పుడే టెక్నాలజీ అభివృద్ధి కాంక్షిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. అయితే అది సమాజానికి మేలు చేయాలన్నారు. మానవ మేధస్సు తో అవసరం లేకుండా టెక్నాలజీ సాధ్యం కాదన్నారు. సాంకేతికత చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. కానీ ప్రతి సాంకేతిక ఆవిష్కరణ వెనుక మానవ అవసరాలు, నైతిక విలువలు నిలకడగా ఉండాలన్నారు. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ), క్వాంటమ్ కంప్యూటింగ్, ఎక్స్టెండెడ్ రియాలిటీ ఇంటర్నెట్ ఆఫ్ బాడీస్ వంటి సాంకేతిక పరిణామాలు ఎలా ప్రపంచాన్ని మార్చగలవో వివరించారు. 'రేడియోలు మాయమయ్యాయి,




టీవీలు వచ్చాయి. ఇప్పుడు పాడ్కాస్టుల హవా.. ఫార్మాట్ మారుతుండొచ్చు, కానీ మానవ అవసరాలు ఎప్పటికీ మారవని అన్నారు. సాంకేతికతను బాధ్యతగా ఉపయోగించకపోతే అది ప్రమాదకరమవుతుందని వారు హెచ్చరించారు. భవిష్యత్తు నిర్మాణం అంటే కేవలం రేపటి రోజుల్లో జీవించడం కాదు అని.. రేపటిని నిర్మించడం అని వారు ఉద్ఘటించారు. ఇదే స్ఫూర్తితో సామాజిక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని టెక్నాలజీ అభివృద్ధి జరగాలన్న ఆవశ్యకత ఉందన్నారు. డ్రోన్లను వ్యవసాయాన్ని సమర్థవంతంగా మార్చగలవని, అదే డ్రోన్స్ విధ్వంసానికి ఉపయోగిస్తే అది ప్రమాదకరమని హెచ్చరించారు. అందుకే ప్రతి టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తి లాంటిదని హెచ్చరించారు. ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం మానవ జీవితంతో పెనవేసుకుంటున్న కొద్దీ.. సాంకేతిక ప్రగతి పెరుగుతున్న కొద్దీ.. సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. టెక్నాలజీ సామర్థ్యం అధికంగా ఉన్న యువత సైబర్ నేరాలకు ఎందుకు పాల్పడుతున్నారో ఆలోచించా లన్నారు. సైబర్ నేరాలపైన కేవలం ఒక కాలర్ ట్యూన్ పెట్టి.. ఆపలేమని కేంద్ర ప్రభుత్వానికి చురకలు అంటించారు. అంతేకాక, ఆన్లైన్ గ్యాంబ్లింగ్ వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లైన్ గ్యాంబ్లింగ్ వలన జరుగుతున్న దుష్పరిణామాలను ఆపడం ప్రభుత్వాలకు పెద్ద సవాలుగా మారిందన్నారు.పెట్టుబడిదారీ అగ్రరాజ్యం అమెరికా దేశ విధానాలు కార్పొరేట్ లకు రెడ్ కార్పెట్ వేస్తున్నారని, అందుకే అర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ వస్తే ఉద్యోగ అవకాశాలు పోతాయనే ప్రచారాన్ని ఎలాన్ మాస్క్ వ్యాప్తి చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఈ సెమినార్ లో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ కాసిం వలి, ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్,సత్య ప్రసాద్ , ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, బిజ్జ శ్రీనివాసులు, రాష్ట్ర సమితి సభ్యులు చంద్రశేఖర్, మాజీద్ అలీ ఖాన్, సతీష్, మహేష్, కళ్యాణ్,ప్రీతం, సోహైల్, మహేందర్, రాష్ట్ర లైబ్రరీ సమస్య లు పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ సాయిలు, సంజయ్,చిలక రాజుశ్రీను మరియు తెలంగాణ ప్రజా నాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

# చేర్యాల పట్టణ కేంద్రంలో గంజాయి కలకలం

**గంజాయి కేసులో ముగ్గురి నిందితులను అరెస్టు చేసిన చేర్యాల పోలీసులు**
**198 గ్రాముల గంజాయి స్వాధీనం**

**మనప్రజాప్రతినిధి//చేర్యాల:**చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ వద్ద గంజాయి అమ్ముతూ పట్టుబడ్డ ముగ్గురు యువకులను చేర్యాల పోలీసులు అరెస్టు చేశారు ఈ విషయం గురించి చేర్యాల సీఐ ఎల్ శ్రీను మాట్లాడుతూ నిందితుల వివరాలు,నీలం చందు తండ్రి రఘు,వయస్సు ఇరవై సంవత్సరములు, నివాసం మంగలిగడ్డ చేర్యాల పట్టణం, ఏనుగుల బాబు తండ్రి లింగయ్య,వయస్సుఇరవై నాలుగు సంవత్సరములు, నివాసం బచ్చన్నపేట. జిల్లా జనగామ, మహంకాళి రాజేష్ తండ్రి బాలాచారి, వయస్సు ఇరవై ఒకటి సంవత్సరాలు బీడీ కాలనీ బచ్చన్నపేట. జిల్లా జనగామ,ఈ ముగ్గురు చేర్యాల పట్టణం వ్యవసాయ మార్కెట్ వెనుక భాగమున గంజాయి విక్రయిస్తు తాగుతున్నారని నమ్మదగిన సమాచారము రాగా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేయగా పై




ముగ్గురు నిందితులను గంజాయి పడేస్తూ పారిపోయే ప్రయత్నం చేయగా వెంబడించి పట్టుకొని వారిని విచారించగా హైదరాబాద్ దూల్పేట లో గుర్తుతెలియని వ్యక్తి నుండి కొనుగోలు చేసుకుని వచ్చినామని తెలిపినారు. వారి వద్ద నుండి నూట తొంబయ్ గ్రాముల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని పై నిందితు



లను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు పంపించడం జరిగిందని సీఐ ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో చేర్యాల ప్రొబిషనరీ ఎస్ఐ మానస రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై 25 శాతం రాయితీ

**మున్సిపల్ కమిషనర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గౌతం**

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి:** ఎల్ఆర్ఎస్ కై దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు సంబంధిత అధికారులు స్వయంగా ఫోన్ ద్వారాఈ నెల 31 లోగా క్రమబద్దీకరణ రుసుము చెల్లించినట్లయితే 25 శాతం రాయితీ వస్తుందని తెలపాలని మున్సిపల్ కమీషనర్లను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం ఆదేశించారు.శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టరు గౌతం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎల్ఆర్ఎస్ కై దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు సమర్పించిన పత్రాలను పరిశీలించి క్రమబద్ధీకరణకు అర్హమైన దరఖాస్తులను పరిశీలించి,వారికి సంబంధిత అధికారులు స్వయంగా ఫోన్ ద్వారా ఈ నెల 30లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లించినట్లయితే ప్రభుత్వం 25 శాతం రాయితీ అందిస్తుందని దరఖాస్తుదారులకు తెలపాలని ఆ దిశగా జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు అందరు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటి వారిగా






ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను కలెక్టరు ఆదేశించారు.ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి త్వరితగతిన దరఖాస్తుల పరిశీలనను చేపట్టి అర్హమైన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టరు సూచించారు. ఈ క్రమంలో ప్రతిరోజు క్రమబద్ధికరణ దరఖాస్తుల పై పురోగతిని మెసెజ్ ద్వారా పంపాలని, అదే విధంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు కారణాలు తెలపాలని సూచించారు. దరఖాస్తుదారులు క్రమబదీకరణ రుసుము చెల్లించేందుకు ఆన్ లైన్ ద్వారా లేదా వార్డు కార్యాలయాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద చెల్లించే విధంగా వారికి మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అంతకు ముందుగా కలెక్టరు మాట్లాడుతూ రానున్న వేసవిలో నీటి ఎద్దడి లేకుండా జిల్లాలో ఉన్న బోర్లను మరమ్మత్తులు చేయించాలని, అవసరమైన చోట వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నల్లవాగు ప్రాజెక్టులో నీటి సమస్యపై ప్రెస్ మీట్ - రైతులకు న్యాయం జరగాలి

**మన ప్రజా ప్రతినిధి నారాయణఖేడ్ మార్చ్/1/** :సిర్గాపూర్: నల్లవాగు ప్రాజెక్టులో నీటి లభ్యత ఉన్నప్పటికీ, రైతులు నీటి కొరతతో తమ పంటలను ఎండబెట్టాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకుల నిర్లక్ష్యాన్ని తప్పుబడుతూ జి జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుల్లపు మచ్చేందర్ ఆధ్వర్యంలో నల్లవాగు ప్రాజెక్టు ఆనకట్టపై ప్రత్యేకంగా ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అమ్రేనాయక్, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, నాగిరెడ్డి, అనుమల తుకారాం, గుల్లపు నర్సింలు, పరశురాం రెడ్డి, అశోక్, నగేష్, సురేష్, విజయ్ రాజు, కిషన్ సింగ్, శ్రీనివాస్, అభి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు తక్షణ సాయం అందించాలి**

ప్రాజెక్టు నీటిని సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరం



ఉందని, రైతులకు తక్షణ సహాయం అందించాలని అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రెస్ మీట్ ద్వారా డిమాండ్ చేశారు. లిగుల్లపు మచ్చేందర్ లి మాట్లాడుతూ, రైతుల ఆకాంక్షలకు మద్దతుగా ప్రతిఒక్కరూ ఐక్యంగా నిలవాలని, వారి న్యాయమైన



హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

**రైతుల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించాలి**

రైతుల సమస్యలు పరిష్కారం కాకపోతే, మరింత పెద్ద స్థాయిలో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గుల్లపు మచ్చేందర్ధన్యవాదాలు తెలిపారు.

# దళితులు, గిరిజనులకు రక్షణగా నిలుస్తాము

**రాజ్యాంగం చట్టాలను అమలు చేస్తాము,దళితులు, గిరిజనులకు రక్షణగా నిలుస్తాము.**
**వెంకటయ్య-తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్.**

**మన ప్రజాప్రతినిధి//సంగారెడ్డి** :కలెక్టర్ కార్యాలయమ రంగారెడ్డి జిల్లా ఎస్సీ,ఎస్టీ కేసుల్లో అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని 15 రోజుల్లో పరిష్కరించి నివేదిక అందించాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌ.శ్రీ.బక్కి వెంకటయ్య గారు సూచించారు. ఈ రోజు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో జిల్లాల్లో నమోదైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతిని అడిగి తెలుసుకుని మాట్లాడారు.జిల్లాల్లో మూడు నెలలకు ఒక సారి మానిటరింగ్ మరియు విజిలెన్స్ సమావేశాలను తప్పనిసరి



గా నిర్వహించాలన్నారు.అలాగే ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే పాటించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్కు సూచించారు.భూ సమస్యలు మూఢనమ్మకాలు ఇతర సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలన్నారు.ఎస్సీ,ఎస్టీ కేసుల్లో బాధితులకు తప్పనిసరిగా న్యాయం జరగాలని సూచించారు. అనంతరం రివ్యూ మీటింగ్ కి విచ్చేసిన చైర్మన్ గారికి మరియు కమిషన్ సభ్యులకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ,కార్యక్రమం అనంతరం వారికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగం వారు మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటయ్య గారితో పాటు కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి,నేనావత్ రాంబాబు నాయక్,జిల్లా శంకర్,జిల్లా కల్కర్ శ్రీ. సి.నారాయణ రెడ్డి ఐ.ఎ.ఎస్,జిల్లా డిసిపి గార్ల,జిల్లా ఇతర ప్రభుత్వ యంత్రాంగం,దళిత బహుజన సంఘాల నాయకులు,పలువురు ఉన్నారు

# హెూలీకి కాచిగూడ నుంచి ప్రత్యేక రైళ్లు

**కాచిగూడ :** ఈ నెల 14వ తేదీన హెూలీ. ఈ సందర్భంగా స్వస్థలాలకు బయదులేరి వెళ్లే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే అధికారులు రంగంలోకి దిగారు. కాచిగూడ నుంచి రాజస్థాన్కు ప్రత్యేక రైళ్లను నడిపించనున్నారు. మొత్తం నాలుగు ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. ఈ నెల 11వ తేదీన తొలి రైలు పట్టాలెక్కనుంది.దీనికి సంబంధించి పూర్తి వివరాలతో కూడిన ప్రకటనను దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఏ శ్రీధర్ విడుదల చేశారు. వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 11, 16 తేదీల్లో రాత్రి 11:33 గంటలకు కాచిగూడ నుంచి బయలుదేరే నంబర్ 07701 ప్రత్యేక రైలు మరుసటి రోజు మధ్యాహ్నం 12:50 నిమిషాలకు మదార్ స్టేషన్కు చేరుకుంటుంది.ఈ నెల 13, 18 తేదీల్లో సాయంత్రం 4:05 నిమిషాలకు మదార్ స్టేషన్ నుంచి బయలుదేరే నంబర్ 07702 ప్రత్యేక రైలు మరుసటి రోజు సాయంత్రం 4 గంటలకు కాచిగూడకు చేరుకుంటుంది. అజ్మీర్ సిటీలో ఉంటుందీ మదార్పుర స్టేషన్.మల్కాజ్గిరి, మేడ్చల్, కామారెడ్డి, నిజామాబాద్, బాసర, ధర్మాబాద్, ముదే?డ్, నాందెడ్, పూర్ణ, వషీం, అకోలా, షెగావ్, మల్కాపూర్, బర్హాన్పూర్, ఖండ్వా, రాణి కమలాపతి, సీహెూర్, ఉజ్జయినీ, రత్లాం, జోరా, మందసర్, నీమచ్, చిత్తోడ్గఢ్, భిల్వారా, బిజైనగర్, నజీరాబాద్, అజ్మీర్ మీదుగా ఈ రైళ్లు రాకపోకలు సాగిస్తాయి.హైదరాబాద్లో పెద్ద ఎత్తున రాజస్థానీయులు నివసిస్తోన్న విషయం తెలిసిందే. వాళ్లందరి సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఈ ప్రత్యేక రైళ్లను నడిపించనున్నారు

# కాంగ్రెస్ కీలక నేత పై వేటు మీనాక్షి ఎంట్రీతో

**అమరావతి :**కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసింది. బీసీ రిజర్వేషన్ల అంశం వేళ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. వీటి పైన కాంగ్రెస్ నేతలు సైతం అభ్యంతరం వ్యక్తం చేసారు. ప్రతిపక్షం ఈ వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావన చేసింది. ఈ పరిణామాల పైన పార్టీ క్రమశిక్షణా సంఘం వివరణ కోరింది. ఇక, తాజాగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ గా మీనాక్షి నటరాజన్ ఎంట్రీ ఇస్తూనే కీలక నిర్ణయాలు వెలువడుతున్నాయి.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ ఊహించని నిర్ణయం తీసుకుంది. పార్టీ నుంచి సస్పెం డ్ చేసింది. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో తీన్మార్ మల్లన్నకు ఫిబ్రవరి 5న టీపీసీసీ క్రమశిక్షణ షోకాజ్ నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే.ఫిబ్రవరి 12లోపు వివర ణ ఇవ్వాలని పేర్కొంది. అయితే, ఆయన నుంచి ఎలాంటి వివరణ రాలేదు. ఈ నేపథ్యంలో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి పేరట ఉత్తర్వులు జారీ అయ్యాయి. టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదనని స్పష్టం చేసారు. మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించినా మార్పు రాలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా భావించిన కుల గణన ప్రతులు చించడంపై ఏఐసీసీ సీరియస్ అయింది. మల్లన్న చేసిన వాఖ్యల ను పార్టీ ముఖ్య నేతలు తప్పు బట్టారు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని పార్టీ స్పష్టం చేసింది. ఇక, ఇప్పుడు తీన్మార్ మల్లన్న వ్యవహారం లో పార్టీ తీసుకున్న నిర్ణయం పైన ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి.

# విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి మంచి పేరు తీసుకురాలి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా:** విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం బిఆర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అనుపురం వద్ద గౌతమ్ మోడల్ స్కూల్ లో జరిగిన సైన్స్ ఫేర్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు లను ఆయన సందర్శించారు. ఇలాంటి సైన్స్ ఫేర్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , మాజీ బిఆర్ఎస పార్టీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శేషు కుమారీ గారు, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో జడ్డీలు, మంత్రుల ఇళ్లకు అడుగు రూ.10 వేలు ? సర్కార్ క్లారిటీ..!

**అమరావతి :**ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిలో నిర్మాణాల్ని తిరిగి ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతు న్నాయి. ఈ క్రమంలో గతంలో వేసిన అంచనాల మేరకు కొన్ని, సవరించిన అంచనాలతో మరికొన్ని నిర్మాణాలకు టెండర్లు పిలిచి వాటిని ఖరారు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఇం దులో భాగంగా జడ్డీలు, మంత్రుల నివాసాలకు భారీ ఎత్తున ఖర్చుపెట్టబోతున్నట్లు ఓ ప్రచారం జరుగుతోంది.అమరావతి రాజధానిలో భవిష్యత్తులో కీలకమైన మంత్రులు, జడ్డీల నివాసాలకు చదరపు అడుగుకు ఏకంగా రూ.10042 ఖర్చు పెట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రపంచ బ్యాంక్ తో పాటు ఏడీబీ నుంచి దాదాపు రూ.15 వేల కోట్ల రుణం రాగానే ఈ నిర్మాణాలు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు వార్తలొచ్చాయి. దీనిపై మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ తాజాగా స్పందించారు. ఆ వార్తలు నిజం కాదంటూ క్లారిటీ ఇచ్చారు."లక్ష కోట్ల అప్పుకు సిద్ధం, ఆశలన్నీ అక్కడే - ఏం జరుగుతోంది.!!"అమరావతి రాజధానిలో జడ్జిలు, మంత్రుల నివాసాల నిర్మాణానికి చదరపు అడుగుకు రూ.10,042 ఖర్చు చేస్తున్నట్లు పూర్తిగా అసత్య ప్రచారం చేస్తున్నారు. వాస్తవంగా చదరపు అడుగుకు రూ.4,382 ఖర్చు చేయాలని ఇంజినీర్ల, నిపుణుల కమిటీ సూచించింది. ఆ సూచనల మేరకే ఖర్చు పెట్టనున్నారు. అసత్య ప్రచారంఅదే విషయాన్ని ప్రస్తావిస్తూ ఏపీ ప్రభుత్వం ఎక్స్ లో ఫ్యాక్ట్ చెక్ ద్వారా క్లారిటీ ఇచ్చింది. అమరావతి రాజధానిలో జడ్జిలు, మంత్రుల నివాసాల నిర్మాణానికి చదరపు అడుగుకు రూ.10,042 ఖర్చు చేస్తున్నట్లు పూర్తిగా అసత్య ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వం తెలిపింది. వాస్తవంగా చదరపు అడుగుకు రూ.4,382 ఖర్చు చేయాలని ఇంజినీర్ల, నిపుణుల కమిటీ సూచించిందని, ఆ సూచనల మేరకే ఖర్చు పెట్టనున్నారని వెల్లడించింది. అసత్య ప్రచారం చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ పోస్టుకు మంత్రి నారాయణ మాట్లాడుతున్న వీడియో కూడా జత చేసింది.

# వంగవీటి రాధాకు కీలక పదవి ఖరారు..

**అమరావతి :**ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం 2025-26 పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది. సూపర్ సిక్స్ లో రెండు పథకాల అమలుకు కేటాయింపులు చేసింది. ఇటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థుల గెలుపు పైన కూటమి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలోనే ఎమ్మెల్యే కోటా ఎన్నికలు జరుగుతన్నాయి. కూటమి కే అయిదు స్థానాలు దక్కనున్నాయి. అభ్యర్థుల ఖరారు పైన చంద్రబాబు - పవన్ ఇప్పటికే ఒక విడత సమాలోచనలు చేసారు. కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.కొత్త సమీకరణాలుఏపీలో అయిదు ఎమ్మెల్సీ స్థానాలకు కూటమికే దక్కనున్నాయి. అందులో ఒక స్థానం జనసేన నుంచి మెగా బ్రదర్ నాగబాబుకు దాదాపు ఖాయమైంది. రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక సమయం లో చంద్రబాబు స్వయంగా నాగబాబును కేబినెట్ లోకి తీసుకుంటామని ప్రకటించారు. అందులో భాగంగా ఇప్పుడు నాగబాబు ఎమ్మెల్సీ కావటం లాంఛనంగానే కనిపిస్తోంది. తమకు ఒక సీటు కేటాయించాలని బీజేపీ నుంచి ప్రతిపాదన వచ్చినట్లు తెలుస్తోంది. బీజేపీకి ఒక సీటు కేటాయిస్తే మిగిలిన మూడు స్థానాలు టీడీపీకి దక్కనున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్సీ సీటు కోసం 2024 ఎన్నిక ల్లో సీట్లు త్యాగం చేసిన నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు."లక్ష కోట్ల అప్పుకు సిద్ధం, ఆశలన్నీ అక్కడే - ఏం జరుగుతోంది.!!"రాధాకు ఛాన్స్టీడీపీ నుంచి ఒక ఓసీ, ఒక బీసీ, ఒక ఎస్సీకి సీటు కేటాయించేలా కసరత్తు జరుగుతున్నట్లు సమా చారం. టీడీపీ నుంచి బీసీ కోటాలో బీదా రవిచంద్ర పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా వైసీపీ నుంచి టీడీపీలో చేరిన మోపిదేవి సైతం రేసులో ఉన్నారు. సీనియర్ నేత, మాజీ మంత్రి యనమలకు అవకాశం లేదని పార్టీ నేతల సమాచారం. ఈ సమయంలోనే విజయవాడ కు చెందిన వంగవీటి రాధాకు ఈ సారి ఎమ్మెల్సీగా ఛాన్స్ దక్కుతుందని తెలుస్తోంది. 2019 ఎన్నిక ల సమయంలో రాధ వైసీపీ వీడి టీడీపీలో చేరారు. ఆ సమయంలోనే రాధాకు ఎమ్మెల్సీ పదవి పైన హామీ దక్కింది. కానీ, ఆ ఎన్నికల్లో టీడీపీ ఓడిపోవటంతో రాధాకు అవకాశం దక్కలేదు.

# ఏపీలో సచివాలయాల్లో మార్పులు మొదలు- క్లస్టర్ల ఏర్పాటు, ఉద్యోగుల విభజన..!

**అమరావతి :**ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో పెను మార్పు. గత వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థలో ఉద్యోగుల హేతుబద్ధీకరణ చేసేందుకు కేబినెట్ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.

ఇందులో భాగంగా అధికారులకు ఏపీ సేవ పోర్టల్ లో సచివాలయ హేతుబద్ధీకరణ వీలుగా ఆప్షన్లు ఇచ్చారు. దీంతో అధికారికంగా ఈ ప్రక్రియ మొదలైనట్లయింది."ఆశా వర్కర్లకు చంద్రబాబు అదిరిపోయే న్యూస్..! త్వరలో ఈ మూడు..?"రాష్ట్రంలో సచివాలయాల హేతుబద్ధీకరణలో భాగంగా ప్రభుత్వం ప్రతీ మండల, పట్టణ స్థానిక సంస్థల్లో ఉన్న సచివాలయ విభజన కోసం క్లస్టర్లను ఏర్పాటు చేయబోతున్నారు. ప్రతీ క్లస్టర్ పరిధిలో రెండు సచివాలయాను ఏర్పాటు చేయబోతున్నారు. స్థానికంగా ఉండే జనాభా, పొరుగు సచివాలయానికి ఉండే దూరం ఆధారంగా వీటిని ఏర్పాటు చేస్తారు. అంటే ఇప్పటికే ఉన్న సచివాలయాలను ఆయా క్లస్టర్ల వారీగా విభజిస్తారు. ఏదైనా మండలం లేదా పట్టణ స్థానిక సంస్థ పరిధిలో ఎక్కువగా సచివాలయాలు ఉంటే 3 వరకూ సదరు క్లస్టర్ కు అనుసంధానం చేయవచ్చు.